ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 19-09-2024 సమయం 18-10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ లో సెలకొల్పే స్కిల్ యూనివర్శిటికి ప్రభుత్వం వంద కోట్ల రూపాయలు కేటాయిస్తుందని, కార్పస్ ఫండ్ కోసం పారిశ్రామికవేత్తలు , సంస్థలు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.
2. లోక్ సభ, శాసనసభలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం, పడుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
3. వరంగల్ ను ఆరోగ్య నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు.
4. రాష్ట్రంలో కులాల గణనకు అంతా సిద్దమైందని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

**<u>రేవంత్ రెడ్డి</u>**

హైదరాబాద్ శివారులో సెలకొల్పే స్కిల్ యూనివర్శిటికి ప్రభుత్వం తరుపున వంద కోట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. విశ్వ విద్యాలయం పూర్తి స్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఆయన కోరారు. స్కిల్ యూనివర్శిటి బోర్డుతో ఆయన ఈరోజు సమావేశమయ్యారు. విశ్వ విద్యాలయానికి సంస్థలు, వ్యక్తులు వివిధ రూపాల్లో సహాయ, సహకారాలు అందించాలని కోరారు. యూనివర్శిటి ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. డెస్క్

**కిషన్ రెడ్డి**

లోక్ సభ, శాసనసభలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రభుత్వ ఖజానాపై భారం పడడంతో పాటు తరచూ ఎన్నికల నియమావళి అమలులో ఉండడం వల్ల విధాన నిర్ణయాలు తీసుకోవడంలో ప్రభుత్వానికి ఇబ్బందిగా మారుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల వల్ల కనీసం 4 వేల 5 వందల కోట్ల రూపాయలు ఖర్చవుతోందని, జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల ఇలాంటి ఇబ్బందులను అధిగమించవచ్చని ఆయన ఈరోజు ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ సభ, శాసనసభలకు ఎన్నికలు ముగిసిన వంద రోజుల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రామ్ నాథ్ కమిటి సూచించిందని తెలిపారు. జమిలి ఎన్నికల వల్ల జాతీయ అంశాలతో పాటు ప్రాంతీయ సమస్యలపైనా సమాన స్థాయిలో చర్చ జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అన్ని ఎన్నికలకు ఒకే ఓటర్ల జాబితా, ఒకే ఓటరు కార్డు జారీ ద్వారా.. ఓటరు హక్కులను కూడా కాపాడినట్లు అవుతుందన్నారు. ఇందుకోసం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 325లో సవరణలు తీసుకురావాల్సిన అవసరాన్నీ రామ్ నాథ్ కమిటీ గుర్తు చేసిందని తెలిపారు. జమిలీ ఎన్నికల పట్ల దాదాపు 47 పార్టీల కు గాను 32 పార్టీలు సానుకూలంగా స్పందించాయని చెప్పారు.

ప్రెస్ నోట్

**దామోదర రాజనర్సింహ**

రాష్ట్రంలో 8 వైద్య కళాశాలలను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని, హైదరాబాద్ తర్వాత అంతటి చరిత్ర కలిగిన వరంగల్ కు వైద్య , ఆరోగ్యరంగంలో అధిక ప్రాధాన్యతనిస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. వరంగల్ ను సూపర్ స్పెషాలిటి చికిత్సకు కేంద్రంగా రూపుదిద్దుతామని ఆయన చెప్పారు. వరంగల్ జిల్లా, నర్సంపేటలో 183 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి , వైద్య కళాశాల భవనాన్ని మంత్రు లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , కొండా సురేఖలతో కలిసి ఆయన ఈరోజు ప్రారంభించారు. కళాశాల ప్రాంగణంలో మంత్రులు మొక్కలు నాటారు. ఆసుపత్రులలో వైద్య

సిబ్బంది కొరత లేకుండా చూస్తామని , అన్ని ఖాళీల భర్తీ కి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు.

పిటిసి, వరంగల్

**<u>గాంధి ఆసుపత్రిలో మరణాలు</u>**

సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో ఒకే నెలలో 48 మంది శిశువులు, 14 మంది మహిళలు చనిపోయారని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి ఖండించారు. ఆ మాధ్యమాల్లో పేర్కొంటున్నట్టుగా మరణాల సంఖ్య 62 కాదని 32 మంది మాత్రమేనని ఆమె వివరణ ఇచ్చారు. గాంధీ ఆసుపత్రికి వచ్చే వారంతా పేద ప్రజలేనని, ఇలాంటి ప్రచారాలతో వారిని భయాందోళనలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు . ఆసుపత్రిలో అనుభవం, సమర్థులైన వైద్యులు , అధ్యాపకులు ఉన్నార ని, మందుల కొరత లేదని ఆమె స్పష్టం చేశారు.

పిటిసి, హైదరాబాద్

**KTR:**

వైద్యం అంద క మరణాలు సంభవిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోగా ప్రశ్నిస్తున్న వారిపై మాటల దాడులు చేస్తున్నారని బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు. తమ ప్రభుత్వం ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు కొమ్ము కాయాలనుకుంటే హైదరాబాద్లో టిమ్స్ , వరంగల్‌లో ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టేదా అని ప్రశ్నించారు.

Desk

**<u>పొన్నం ప్రభాకర్</u>**

రాష్ట్రంలో కుల గణనకు అంతా సిద్ధమైందని, అప్పటికే ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసిందని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న బిజెపి బలహీన వర్గాలకు వ్యతిరేకమైందని ఆయన ఈరోజు హైదరాబాద్ లో

ఆరోపించారు. ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బలహీనవర్గాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నదన్నారు.

డెస్క్

**<u>ఆది శ్రీనివాస్</u>**

రాష్ట్రంలో  వెనుకబడిన  కులాల గణనకు ప్రభుత్వం కట్టుబడి వుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెప్పారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధి దీనిపై ఎప్పటి నుంచో అవగాహనతో ఉన్నారని, ఈ విషయంలో గడువు విధించాలని బిఆర్ఎస్ నాయకుడు తారక రామారావు కోరనవసరం లేదని అన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లుగా చోటు చేసుకున్న విధ్వంస పాలనను తమ ప్రభుత్వం గాడిన పెడుతోందని ఆయన అన్నారు. గత పాలన కేవలం నలుగురు వ్యక్తుల చుట్టే తిరిగిందని, తమ ప్రభుత్వం నిత్యం ప్రజల మధ్య ఉంటుందని ఆయన అన్నారు.

డెస్క్

**<u>50   స్టాఫ్ నర్స్ పోస్టుల</u>**

రాష్ట్రంలో  వైద్య ఆరోగ్య శాఖ లో   2 వేల  50   స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి   రాష్ట్ర వైద్య   ఆరోగ్య సేవల  నియామక మండలి   నోటిఫికేషన్ ను విడుదల చేసింది.   ఈ నియామకాల్లో  భాగంగా ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో     15 వందల   76 ఖాళీలను ,  తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో  332,  ఆయుష్ శాఖలో  61 , ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ లో   1, MNJ క్యాన్సర్ ఆసుపత్రిలో 80 ఖాళీలను భర్తీ చేస్తారు.

పీటీసీ...ఎస్ ఆర్ డీ

**తొర్రూర్ ఆసుపత్రి**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరులోని ఆసుపత్రుల ను మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం ఈరోజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి, ప్రతి నెల 5వ తేదీ నాటికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోను లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని, ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల రేటు పెంచాలని అన్నారు.

పి.టి. సి, మహబూబాబాద్

**జూపల్లి కృష్ణారావు**

శాసనసభ ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస నేత రాహుల్ గాంధి ఇచ్చిన హామి మేరకు తమ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ అమలు చేసిందని ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈరోజు మహబూబ్ నగర్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంలో ఆయన పాల్గొన్నారు. సాంకేతిక కారణాల వల్ల కొందరు రైతులకు రుణమాఫీ కాలేదని, ఆ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. రెండు లక్షల పైచిలుకు రుణా లు పొందిన వారు అదనపు సొమ్మును చెల్లిస్తే రెండు లక్షల రద్దుకు ప్రభుత్వం వీలు కల్పించిందని మంత్రి చెప్పారు.

పిటిసి, Mahabubnagar

**బండి సంజయ్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు సందర్శించారు. ద్యాబోధనతో పాటు విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులు , అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా మంత్రులు , ఎంపీలు తమ పార్లమెంటు పరిధిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశించారు.

పీటీసీ...రాజన్న సిరిసిల్ల

**దసరా సెలవులు**

రాష్ట్ర ప్రభుత్వం అన్ని విద్యా సంస్థలకు వచ్చే నెల 2వ తేదీ నుంచి 14 వరకు దసరా సెలవులు ప్రకటించింది. 15వ తేదిన పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. కాగా, కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు ఒకటో తేది నుంచే సెలవులు ప్రకటించాయి.

డెస్క్